సాకి: ఓం నమో శివరుద్రాయ ఓం నమో శితికంఠాయ
ఓం నమోహరనాగాభరణాయ ప్రణవాయ ఢమఢమ ఢమరుక నాదానందాయ
ఓం నమో నిఠలాక్షాయ ఓం నమో భస్మాంగాయ
ఓం నమో హిమశైలా వరణాయ ప్రమధాయ ధిమిధిమి తాండవకేళీ లోలాయ

పల్లవి: సదాశివా సన్యాసీ తాపసీ కైలాసవాసీ
నీపాద ముద్రలు మోసీ పొంగిపోయినాదె పల్లెకాశీ

చరణం 1: ఏయ్ం.. సూపులసుక్కానీ దారిగా చుక్కలతివాసీ మీదిగా
సూడసక్కని సామి దిగినాడురా ఏసెయ్ంరా రువాడా దండోరా
ఏ రంగులహంగుల పొడలేదురా ఈడు జంగమ శంకర శివుడేనురా
నిప్పు గొంతున నిలపు మచ్చ సాచ్చిగా నీ తాపం శాపం తీర్చేవాడేరా
పైపైకలా బైరాగిలా ఉంటాదిరా ఆ లీలా
లోకాలనేలేటోడు నీకు సాయం కాకపోడూ
ఏయ్ం నీలోనె కొలువున్నోడు నిన్ను దాటి పోనెపోడూ

ఓం నమశివ జై జై జై.. ఓం నమశివ జై జై జై..

ఓం నమశివ Grove to the Trance and Say జై జై జై..

Sing along a singa Shiva shambo all the way..
ఓం నమశివ జై జై జై.. Heal the world is all we pray..

Save our lives and take our pain away జై జై జై..

Sing along a singa Shiva shambo all the way..

పల్లవి: సదాశివా సన్యాసీ తాపసీ కైలాసవాసీ
నీపాద ముద్రలు మోసీ పొంగిపోయినాదె పల్లెకాశీ

చరణం 2: ఏయ్... ఎక్కడ వీడుంటే నిండుగా అక్కడ నేలంతా పండగా
చుట్టుపక్కల చీకటి పెళ్లగించగా అడుగేసాడంటా కాచే దొరలాగా
మంచును మంటను ఒక్కతీరుగా లెక్కసెయ్యనే సెయ్యని శంకరయ్యగా
ఉక్కు కంచెగా పిరి నిలిపాడురా మనకండాదండా వీడే నికరంగా
సామీ అంటే హామీ తనై ఉంటాడురా చివరంటా ॥లోకాలనేలే॥

లోకాలనేలేటోడు నీకు సాయం కాకపోడూ
ఏయ్ నీలోనె కొలువున్నోడు నిన్ను దాటి పోనెపోడూ

ఓం నమశివ జై జై జై.. ఓం నమశివ జై జై జై..

ఓం నమశివ Grove to the Trance and Say జై జై జై..

Sing along a singa Shiva shambo all the way..
ఓం నమశివ జై జై జై.. Heal the world is all we pray..

Save our lives and take our pain away జై జై జై..

Sing along a singa Shiva shambo all the way..

Courtesy: www.telugulyrics.org